నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు 10

## పదవ తరగతి పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వచ్చే మార్చి నెలలో పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఏలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాట్లపై విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి,14వ తేదినుంచి ఏప్రిల16వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు జిల్లాలో 362 పరీక్ష కేంద్రాలు కేటాయించడం జరిగిందని, వీటిలో మొత్తం 78,465 మంది విద్యార్థులు హాజరుకానున్నరన్నారు. పరీక్షల నిర్వహణ,ప్రశ్న పత్రాల విలువ,కేంద్రాలకు పంపిణీ, స్పాట్ వాల్యూవేషన్ క్యాంప్‌లు,రూట్ మ్యాపింగ్,ఫ్లయింగ్ స్క్వాడ్లపై డి.ఈ.ఓ. రోహిణి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన,భద్రత,ట్రాఫిక్ నియంత్రణ,పరీక్ష కేంద్రాల పరిశుభ్రత,నిరంతర విద్యుత్, నీటి సరఫరా,మెడికల్ శిబిరాల ఏర్పాటు,పరీక్ష కేంద్రాల రూట్స్‌లలో స్పెషల్ బస్సుల ఏర్పాటుపై సంబంధిత అధికారుతో సమీక్షించారు. నియమించిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహారించాలని పరీక్షల పర్యవేక్షణను పకడ్బందిగా జరగాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్.

మిగతా 2లో

## సాహెబ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో
# ఘనంగా భోగ్ బండర్ కార్యక్రమం

- వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి ర్యాలీ
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ కార్పోరేటర్లు
- పెద్ద ఎత్తున హాజరైన బంజార సోదరులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఉమ్మడి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజార దళ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంగోతు రాంబాబు నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుల వారి సలహాతో పాతులోతు రామకోటి నాయక్ అధ్యక్షతన 287వ జయంతి భోగ్ బండర్ కార్యక్రమం ఆదివారం సాహెబ్‌నగర్ కమ్యూనిటీ హాల్ లో శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం సాహెబ్‌నగర్ లో ఘనంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం రమేష్ గిరి మరాజ్ భోగ్ బండర్ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్,

మిగతా 2లో

# శేరిలింగంపల్లిలో బీజేపీ భారీ నిరసన ర్యాలీ
### అక్రమ అరెస్టులకు...వ్యతిరేకంగా మౌన ప్రదర్శన




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలపై జరుగుతున్న దాడులు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్ రావు అరెస్టును నిరసిస్తూ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. చందానగర్ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారం భమైన ర్యాలీ, జీహెచ్‌ఎంసీ మియాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ అరెస్టులు మరియు పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవని అన్నారు. అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు అలుపెరగని పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, గూజ సభ్యులు పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అక్రమ అరెస్టులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని

మిగతా 2లో

## డెస్క్ జర్నలిస్టులకు
# అక్రిడిటేషన్లు పెంచాలి

- పలు జర్నలిస్టు సంఘాల డిమాండ్
- ఐ అండ్ పీఆర్ కమిషనరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని డీజేఎఫ్ టీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జ్యోతిబాసు, మస్తాన్ ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించడంపై తీవ్ర ఆందోళన చెందుతున్నామని తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని ఐ అండ్ పీఆర్ ఆఫీసు ముందు డీజేఎఫ్ టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఐ అండ్ పీఆర్ అధికారి జగన్‌కు వినతిపత్రం అందించారు. కాగా, ఈ ధర్నాకు టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజే, టీయూడబ్ల్యూజే (143), హెచ్‌యూజే మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా జ్యోతిబసు, మస్తాన్ మాట్లాడుతూ... గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులకు అడ్రెడిటేషన్ కార్డులు

మిగతా 2లో

# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి

**మొదటి పేజీ తరువాయి :**వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధనతో చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులకు దూరం అవుతున్నారని తెలిపారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు సలుగురు సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రిడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. హైదరాబాద్ సిటీకి కూడా ఆరు కార్డులే ఇస్తున్నారని, ఇక్కడ కనీసం17 నుంచి 18 మంది పని చేస్తున్నారని చెప్పారు. పైగా ఇప్పుడు హైదరాబాద్ మూడు కమిషరేట్లుగా మారడంతో పేజీలు కూడా పెరుగుతున్నాయన్నారు. దీంతో డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు గూడా అక్రిడిటేషన్లను 12 నుంచి 8కి తగ్గించారని చెప్పారు. వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డీజేఎఫ్ టీఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ మాట్లాడుతూ, అక్రెడిటేషన్ల మంజూరు విషయంలో వివక్ష తగదన్నారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో బయట వ్యక్తుల ప్రమేయంతోనే గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టీయూడబ్ల్యూజే(143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి యోగి మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్డుల కోసం జర్నలిస్టులు రోడ్ల పైకి వచ్చే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల విషయంలో అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలనీ, లేకుంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనకాడమని స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి గండ్ర నవీన్ మాట్లాడుతూ, డీజేఎఫ్ టీ సంఘానికి మొదట నుంచి హెచ్ యూజే, టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉన్నదని చెప్పారు. డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డి జె ఎఫ్ టి చేసే భవిష్యత్తు పోరాటాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనర్హులను ఏరివేయండి, సహకరిస్తాం.. కానీ, అర్హత కలిగిన ఒక్క జర్నలిస్టుకైనా అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. డీజేఎఫ్?టీ రాష్ట్ర నాయకురాలు విజయ మాట్లాడుతూ, డెస్క్ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూజేఎఫ్ కారదర్శి దామోదర్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ ఇన్చార్జీ నవీన్ కుమార్ యారా, డీజేఎఫ్ టీ నాయకులు లలిత, నిస్సార్, దొడ్డి శేఖర్, ఓగోటి కిరణ్ కుమార్, హెచ్ యూజే కార్యదర్శి జగదీష్, డెస్క్ జర్నలిస్టులు వినోద్ రావు, మనీష్, శంకర్, బిక్షమయ్య, మధుబాబు, రమేష్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి :**

ప్యాకెట్ల తప్పక అందుబాటులో ఉండేలా చూడాలనిన్నారు. కేంద్రాలకు అభ్యర్థుల ప్రయాణం సుగమం చేసేలా అభ్యర్థుల ప్రయాణం సుగమం చేసేలా స్పెషల్ బస్సులు నడపాలన్నారు. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులకు అనుమతి ఉండదని,విద్యార్థుల హాల్ టికెట్స్ సంబంధిత వెబ్సైట్ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.సి.పి. కె. కిషన్‌రావు, ట్రాఫిక్ ఏ.సి.పి.జి. లక్ష్మణ్,బల్దియా ఏ.ఎం.సి. వి. నరసింహా, విద్యుత్ శాఖ డి.ఈ. ఏ.పి. బి. సంపత్, రవాణా శాఖ డి.ఎం. జి. జనార్ధన్, వైద్య,ఆరోగ్య శాఖ డి.పి. ఓ.టి. సంతోష్, జలమండలి జె.టి.ఓ. హఫీజుల్లాఖాన్, పోస్టల్ అధికారి బి. అంబేద్కర్‌రాజు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో బీజేపీ భారీ నిరసన ర్యాలీ



**మొదటి పేజీ తరువాయి :**


తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి ఎల్లేష్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా భోగ్ బండర్ కార్యక్రమం



**మొదటి పేజీ తరువాయి :** తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిలు పాల్గొని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతు మాట్లాడారు. బంజార కమ్యూనిటీ మంచి మార్గం వైపు నడిపించడానికి సేవాలాల్ మహారాజ్ కృషి ఎంతగానో ఉందని కులమతాలకు అతీతంగా ఉండాలని, సామాజిక ఐక్యతను, సమానత్వాన్ని పంచాలని, పశుబలి, నిరోదించడానికి ఎంతగానో కృషి చేశారని, బంజార సంస్కృతి సంప్రదాయాలు కాపాడటానికి వారి ఆశయాలను కొనసాగించడానికి బంజారాల ఐక్యత చాటడానికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక బంజార కమ్యూనిటీ హాల్ ఉండాల్సిన అవసరం ఉందని అందుకు కావాల్సిన స్థలం గురించి ప్రభుత్వం నుండి కెటాయించడానికి వారు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజా ప్రతినిదులకు, అధికారులకు, పోలీస్, జిహెచ్ఎమ్‌సి శాఖకు సంఘ సభ్యులు ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజార దళ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, బంజార సోదర సోదరీమణులు, ప్రజాప్రతినిదులు, పలు కాలనీల ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# పెళ్లి సందడి !!



ఫోటో జర్నలిస్ట్ గడసంతల శ్రీనివాస్ సుమతి కుమార్తె వైజయంతి వరుడు చంద్రశేఖర్ తల్లిదండ్రులు ఆనంద్ కుమార్ అరుణ వివాహ కార్యక్రమాలు పాల్గొని దంపతులను ఆశీర్వ దించారు పలువురు నేతలు.మండలి డిప్యూటీ వైస్ చైర్మన్ బండ ప్రకాష్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు: **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# సీఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జి.యం. రేవంత్‌కు మొదటి స్థానం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో సికింద్రాబాద్, సీతాఫలమండి, బీదల బస్తీకి చెందిన జి.యం. రేవంత్ ప్రతిభ చాటాడు. 65 కేజీల విభాగంలో పాల్గొన్న రేవంత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి స్థానాన్ని సాధించాడు. తన శక్తి పట్టుదలతో పోటీలో ఇతర క్రీడాకారులను వెనక్కి నెట్టాడు. స్థానికంగా ఈ విజయం ద్వారా సికింద్రాబాద్ సీతాఫలమండి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. రేవంత్ విజయం పట్ల కుటుంబ సభ్యులు, కోచ్‌లు, స్థానిక యువకులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడా అభిమానులు రేవంత్‌ను అభినందిస్తూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.

# మహానందిలో నృత్యశోభ డా.కుందనిక!!





మహానందిలో నృత్యగురువు డాక్టర్ కుందనిక తన సంప్రదాయ నృత్యవైభవంతో ప్రతిభ చూపారు. ఆమె తో పాటు రిషిత, శ్రేయ, రితిక, మోక్షిత, , మోక్షిక, శ్రిజ,రోజా, హన్సిక నృత్య విభావరి నిర్వహించారు. తమ నృత్యాలతో ప్రతిభ చాటారు. నృత్యగురువు రాధిక తమ శిష్యబృందం సాధిస్తున్న విజయాలకు వారిని అభినందించారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కాశీ-అయోధ్య పుణ్య క్షేత్రాలను సందర్శించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్







అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బనారస్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కాశీ విశ్వనాథ్,అయోధ్యలోని శ్రీరామ మందిరంలను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,లక్ష్ జాగిర్దార్,లక్ష్మణ్ అరుణ్ మిశ్రాలు సందర్శించి, అక్కడి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ జన్మభూమి వ్యాస్ అధ్యక్షులు మహంత్ నృత్య గోపాల్‌దాస్ మహరాజ్‌నుకల్సి ఆయనను ఘనంగా సత్కరించి, మెమోంటోలను అందజేసి,ఆయనద్వారా తగిన ఆశీర్వాదం అందుకున్నారు.

# సీఎం కప్‌లో గీతం విద్యార్థిని ఆశ్రిత రాజుకు మూడు బంగారు పతకాలు

### పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్. తొలి ఏడాది విద్యార్థిని




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన బీ.ఆర్క్. తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 202526 పికిల్ బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబర్చి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20, 21 తేదీలలో హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆశ్రిత రాజు పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో విజయం సాధించి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో హ్యాండ్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి క్రీడలను బహుళ-స్థాయి ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమైన ఈ పోటీలు, అనంతరం మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్ల ద్వారా సాగి, చివరికి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఆశ్రిత రాజు సాధించిన ఈ ఘన విజయం పట్ల గీతం విశ్వవిద్యాలయ నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, క్యాంపస్ లైఫ్ (ఆతిథ్య విభాగం) డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ మొత్తం ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడం లో విశ్వవిద్యాలయం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొంది


# రోడ్ల ఆక్రమణ, అక్రమ షెడ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్, నల్ల జైశంకర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్లు 350, 351లో రోడ్ల ఆక్రమణ, అక్రమ షెడ్ల నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్, నల్ల జైశంకర్ డిమాండ్ చేశారు. కైసర్ నగర్‌కు వెళ్లే 30 ఫీట్ల రోడ్డును, దుండిగల్‌కు వెళ్లే 15 ఫీట్ల రోడ్డును ఆక్రమించి అనుమతులు లేకుండా సుమారు 25 అక్రమ షెడ్లు నిర్మించారని తెలిపారు. ఈ నిర్మాణాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ఆరోపించారు. అదేవిధంగా, ఆ షెడ్లలో ఎమ్మెల్యే అనుచరుడికి చెందిన వి లిక్కర్ మార్ట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ అంశంపై గత డిసెంబర్ 1 నుండి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని, చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌ను తొలగించాలని ధర్నా నిర్వహించినా ఇప్పటివరకు ఆక్రమణలు తొలగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ఈరోజు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసి, రోడ్లను ఆక్రమించి నిర్మించిన అక్రమ షెడ్లను తక్షణమే కూల్చివేసి రోడ్లను ప్రజా



వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక చైతన్యం, శాంతి, ధర్మ పరిరక్షణకు దేవాలయాలే నిలయాలు: ధనరాజ్ యాదవ్



నిజాంపేట్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో శ్రీ వల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, సరస్వతి దేవి, ఉమామహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ, "ఆధ్యాత్మిక చైతన్యం, మనశ్శాంతి, ధర్మ పరిరక్షణకు దేవాలయాలు ముఖ్య కేంద్రాలు. ఆలయ నిర్మాణం, అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయి" అని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ అడ్వైజర్ కమిటీ సభ్యులు మేకల రవి, రచ్చ చక్రధర్, కొండా వేణు గోపాల్, సత్యనారాయణ, ప్రశాంతి హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు హరి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ మారుతి స్వామి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రిత బాలలకు భోజన వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ లోని ఆశ్రీత హోమ్ లో ఉంటు న్న 50 మంది నిరాశ్రిత పిల్లలకు భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ ఈ సేవా కార్య క్రమానికి అమెరికాకు చెందిన కె. శ్రీనివాస్ దాతగా వ్యవహరించారని తెలిపారు.ఆయన తండ్రి కె.సుబ్బారావు సంస్మరణార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. వంట బ్రాహ్మణుల చేత ప్రత్యేకంగా వంటలు వండిం చి, పిల్లలకు భోజన వసతి కల్పించామని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సొంత డబ్బులతో పాటు పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేస్తుంటారని, వారింట్లో శుభకార్యానికి గుర్తుగా పేదలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతు న్నట్లు ఆయన చెప్పారు. భవిష్యత్ లో తాము నిర్వహించే ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. తమకు దాతలు ఇచ్చే విరాళాలను అనాధ, వృధాశ్రమాలకు, మానసిక, శారీరక దివ్యాంగులకు, వైద్య చికిత్సకు సరైన సదు పాయం లేని వారికి, పేద విద్యార్థులు చదు వు కోవడానికి పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహ కరించిన దాతలకు డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వ రరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతి నిధి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సేవలకు గౌరవం డాక్టర్ ఐమాన్ ఫాతిమాకు జాతీయ పురస్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: వైద్య రంగంలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా డాక్టర్ ఐమాన్ ఫాతిమాకు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని లే మెరిడియన్ వేదికగా నిర్వహించిన గ్లోబల్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ అవార్డ్స్ ? సమ్మిట్ 2026 కార్యక్రమంలో ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. సమ్మిట్‌లో ఆరోగ్య రంగంలో అభివృద్ధి దిశలు, మారుతున్న మార్కెట్ ధోరణులు, డిజిటల్ టెక్నాలజీ ప్రభావం వంటి కీలక అంశాలపై నిపుణులు సవివరంగా చర్చించారు. దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు, రంగ ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు స్వీకరణ అనంతరం డాక్టర్ ఐమాన్ ఫాతిమా మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నాను. మైక్రో బయాలజీ విభాగంలో ఈ జాతీయ పురస్కారం అందుకోవడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది" అని తెలిపారు. వైద్య సేవల పట్ల ఆమె అంకితభావాన్ని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభినందించారు. ఈ పురస్కారం ఆమె సేవలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS;RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
O.S.No.80 of 2026
Between:
1. KoduriNeela (Aadhar No.8757 1312 7499) ,W/o. Late KoduriBabu
2. KoduriKiran Kumar (Aadhar No.6030 5298 5363) ,S/o. Late KoduriBabu
3. Koduri Jhansi (Aadhar No.6030 5298 5363),D/o. Late KoduriBabu
4. KoduriJyothi(Aadhar No.6030 5298 5363) ,D/o. Late KoduriBabu
All are R/o.H.No.4-48,Balapur Village & Mandal,Saroor Nagar, Ranga Reddy District, …Plaintiffs
And
1. The Tahsildar,Mandal Revenue Office, Balapur Mandal,Ranga Reddy District
2. To all Concerned…Defendants
The above named plaintiffs have filed the above suit before the above said Hon'blecourt, to declare the plaintiffs are the legal heirs of Late KoduriBabuwho is expired on 28.09.2021.Therefore, if any person or persons having any objection, claim or interest, may appear in the court in person or by a pleader duly instructed on 03.03.2026 at 10.30 a.m. otherwise the matter will be heard and determined ex-parte.
//BY ORDER OF THE COURT//
**RAJASEKHAR JEELAGA**
Advocate & Associates
O/o. Flat No.3A-109, DivyaSakthi Apartments,Ameerpet,Hyderabad, Telangana-500016.
Cell:9866753023

# కేపీహెచ్‌బీ వసంత నగర్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ 250 మందికి పరీక్షలు




కేపీహెచ్‌బీ, మేజర్ న్యూస్: కేపీహెచ్‌బీ కాలనీ వసంత నగర్ డివిజన్ పరిధిలోని బుద్ధాస్ వర్డెక్స్ క్లాసిక్ అపార్ట్మెంట్స్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో, బసవతారకం క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బసవతారకం హాస్పిటల్ డాక్టర్ ప్రేరణ మాట్లాడుతూ, "క్యాన్సర్‌పై సరైన అవగాహనతో స్క్రీనింగ్ ద్వారా ముందస్తు నిర్ధారణ సాధ్యమవుతుంది. ఒకవేళ వ్యాధి గుర్తించినట్లయితే, తక్షణ చికిత్స ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు. మహిళలు, పురుషులు భయంతో కాకుండా బాధ్యతగా పరీక్షలు చేయించుకోవాలి" అని సూచించారు.

ఈ క్యాంప్‌లో సుమారు 250 మంది స్త్రీ, పురుషులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

బుద్ధ హోమ్స్ కాలనీవాసులు మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కరోనా కాలంలో సోడియం హైపోక్లోరైడ్ పిచికారీ చేయించడంతో పాటు పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో మంచి ప్రజాప్రతినిధిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సిమ్రాన్, డాక్టర్ అబ్దుల్, రేఖ రాజు, గోవర్ధని, వేణు వర్మ, గణేష్, కృష్ణంరాజు, రంగరాజు, కాజా నవీన్, రత్నాకర్, త్రినాధ్, సురేష్, గోపాల్ నగర్ సాయిబాబు, నందమూరి కిషోర్, ప్రసాద్, హరి, శ్రీధర్, తేజ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణ దారుడు బరితెగింపు

**● కేసులు పెట్టి చేతులు దులుపుకున్న రెవెన్యూ ● అడుగడుగునా కొమ్ము కాస్తున్న మున్సిపల్ ప్లానర్ - చైన్ మెన్- కమిషనర్ సౌజన్యం బరితెగింపు నిర్మాణం**




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 ( మేజర్ న్యూస్): లిఖిత పూర్వక పిర్యాదులు, ఆర్టీఐ అర్జీలు ఇలా వ్యవస్థలో అన్ని అస్త్రాలు సంధిస్తున్నా అవినీతి అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణ దారుడు పూర్తిగా బరితెగిస్తున్నాడు. గత నవంబర్ లోనే నిజాంపేట్ సర్వే నెంబర్ 109 ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఓ కబ్జాదారుడు పక్కా భవనం నిర్మిస్తున్నారని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా భవనం పూర్తయ్యే చివరి దశలో కేవలం 15 గజాల ప్రభుత్వ స్థలమే అందులో ఉందని ఆర్ ఐ భాను తహాశీల్దారుకు నివేదిక ఇచ్చారు. ప్రాథమిక దశలో సర్వేలు చేయకుండా అమ్ముడుపోయిన రెవెన్యూ అధికారులు భవనానికి రంగులు వేయడం పూర్తయ్యాక కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన కేవలం 15 గజాల స్థలమే కబ్జాకు గురయ్యిందని అమ్ముడుపోయి నివేదికలు ఇవ్వడం బాచుపల్లి రెవెన్యూ అధికారులకు మాత్రమే సాధ్యమని చెప్పాలి. హైడ్రా సైట్ లో కూడా భవనం సగభాగం మార్కింగ్ వస్తున్నా కూడా ఇవేమీ పట్టించుకొని సర్వేయర్ మరియు ఆర్ ఐ భవన నిర్మాణ దారుడికి అమ్ముడుపోయి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం తీవ్ర విమర్శలు రావడంతో చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందన భూ కబ్జా కేసు నమోదు చేయాలని బాచుపల్లి పోలీసులకు లేఖ రాయడం చూస్తుంటే రెవెన్యూ అధికారుల పనితీరుకు సెల్యూట్ కొట్టాల్సిందే.. రక్షించాల్సింది పోయి భక్షకులుగా మారడం రెవెన్యూకు మాత్రమే సాధ్యమని చెప్పాలి. ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతున్నా ప్రాథమిక దశలోనే పిర్యాదులు వచ్చినా స్పందించని ఆర్ ఐ, తహసీల్దార్ ల పై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేయాలని నిర్మాణాన్ని అడ్డుకోలేకపోగా రంగులు వేశాక కేసులు ఎందుకు నమోదు చేశారన్న అంశంపై పై కూడా విచారించాలని ఇక్కడి అధికార, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

**కమిషనర్ తెలిసినా సంపూర్ణ సహకారం...**

నిజాంపేట్ రెడ్డి ఎవెన్యూ కమాన్ పక్కనే ప్రభుత్వ



| District Name | Mandal Name | Village | Survey No |
|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | BACHUPALLY | NIZAMPET | 109 |

Prohibited Properties in Rural Prohibited Register

Search

| Sro Name [Sro Code] | Survey No. | Sub Sy No. | Plot No. | Extent(Unit) | Volume No. / Page No. | Reason | Letter/Memo/Order/Notification No. / Letter/Memo/Order/Notification Date | Remarks | Authority |
|---|---|---|---|---|---|---|---|---|---|
| QUTHBULLAPUR [1521] | 109 | - | - | 7.36(A) | 1 / 12 | Govt Land | GOMS.NO. 292 / 09-03-2005 | E/5/4730/2013 | |
| QUTHBULLAPUR [1521] | 109 | - | - | 7.36() | - / - | Govt Land | LR.NO E1/MDL/D1/1532/2017 / 24-07-2024 | State Government | - |
| QUTHBULLAPUR [1521] | 109 | - | AG | 7.36(A) | 7 / 7 | Covered By Court Stay | P.P / 29-11-2019 | P.P:7,PAGE:7 | GOVT LAND |

సర్వే నెంబర్ 109 లో కబ్జా చేసి నిర్మిస్తున్న స్థలంలోనే నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం ఇందుకోసం ప్లానర్ చక్రం తిప్పడం జరిగింది. ఈ విషయాన్ని ఎంతో మంది మున్సిపల్ లో లిఖిత పూర్వక పిర్యాదులు చేశారు. భవనం పుట్టింగ్ దశలోనే సూర్య దినపత్రికలో కథనాలు వచ్చాయి. అప్పట్లో స్పందించిన కమిషనర్ సాబేర్ అలీ



తహసీల్దార్ కు లేక రాశానని తప్పించుకున్నారు. చైన్మన్ హరికృష్ణ ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్న కమిషనర్ సాబేర్ అలీ చడీచప్పుడూ కాకుండా స్పందించడం మానేశాడు. అనుమతులకు మించి అదనపు అంతస్తులు వేస్తున్నారని పిర్యాదు వేసినా కనీసం చర్యలు తీసుకోకుండా కబ్జాదారుడుకి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. గ్రేటర్ లో విలీనం కాకముందు **ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది లేకుండా వ్యవహరించిన కమిషనర్ ....** గ్రేటర్ లో విలీనం అయ్యాక కూల్చివేతలు ఉండవని నీతి సూత్రాలు వల్లే వేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చాం ఇంకా అక్రమ నిర్మాణ దారుడు ఇంకా సమాధానం ఇవ్వలేదు అంటూ తప్పించుకుంటున్నారు. ప్రాథమిక దశలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్నా చైన్మన్ హరికృష్ణను సైట్ మీదికి పంపించి లంచాలు దండుకున్న కమిషనర్ సాబేర్ అలీ సదరు భవనం పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ ఇష్యూ పై సైబరాబాద్ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణం పై ఎన్ని పిర్యాదులు వచ్చాయి.. ఫిర్యాదుల పై కమిషనర్ సాబేర్ అలీ ఎందుకు స్పందించ లేదు.. కొత్తగా వచ్చినా ఏసీపీ ప్రసీద కూడా ఎందుకు నిర్లక్ష్యం వహించింది అనే దాని పై విచారణ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలను ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో నవీకరించబడిన 24 ఆరోగ్యశ్రీ పేషెంట్ రూములను మరియు అత్యాధునిక గ్యాస్ట్రో ఒ కోలోనో వీడియోస్కోప్ సౌకర్యాలను చైర్మన్ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆరోగ్యశ్రీ వార్డు రూముల ఆధునీకరణకు 'కియా ఇండియా' ఆర్థిక సహకారం అందించగా, అధునాతన వైద్య పరికరాల కొనుగోలుకు 'ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్' అండగా నిలిచింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలుపుతూ, సహకరించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రతినిధులతో పాటు కియా ఇండియా మరియు ఐఓసీఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల అరెస్టలను ఖండిస్తూ నిరసన తెలిపిన మేకల కీర్తి హర్ష కిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అకారణంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ను మరియు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనం. ప్రతిపక్ష స్వరాన్ని అణగదొక్కే ఈ నిరంకుశ వైఖరి ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. లా అండ్ ఆర్డర్‌ను కాపాడాల్సిన పోలీసులు రాజకీయ నిర్బంధాలకు పాల్పడటం తీవ్రమైన సిగ్గుమాలిన చర్య, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధము. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ అప్రజాస్వామ్య చర్యలకు నిరసనగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో పార్సిగుట్ట చౌరస్తాలోని రాజ్యాంగ కర్త భారతరత్న శ్రీ డా. బి.ఆర్. అంబేడ్కర్ మరియు పూజ్య బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల సాక్షిగా బిజెపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హన్మంతు ముదిరాజ్, సతీష్ నేత, శ్యామ్ రాజ్, భిక్షపతి, ఆగుళ్ల శ్రీను, క్రాంతి, నాగమణి, సరిత, యాదమ్మ, జ్యోష్ణ, నరేష్, ప్రభాకర్, విఘ్నేష్, ప్రవీణ్, శ్రీధర్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 20 శాతం నిధులను కేటాయించాలని తెలంగాణ తల్లుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి లు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్ లేకుంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావని అన్నారు. గత బడ్జెట్లో కేవలం 7.5% నిధులు మాత్రమే కేటాయించారని అన్నారు. పేద పిల్లల రాజ్యాంగ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాయొద్దని కోరారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద పిల్లలకు కేటాయించాలని సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రానున్న బడ్జెట్లో నిధులు పెంచి ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నేతలు రాధా, శోభ, కవిత ,విజయలక్ష్మి , ఇ విజయలక్ష్మి ,పుష్ప తదితరులు పాల్గొన్నారు

## 25న అరవింద్ ఆర్ట్స్ సినీ సంగీత విభావరి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 25న సా. 5గం.లకు తెలంగాణప్రభుత్వం,భాషా సాంస్కృతిక పర్యాటక శాఖ సౌజన్యంతో అరవింద్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సరిగమలు గలగలలు–శీర్షికన పాటల విభావరిని నిర్వహించనున్నారు.ఈ మేరకు కట్టారవీందర్ గౌడ్ –అరవింద్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ఓ ప్రకటనలో తెలిపారు.ఏ.సౌమిత్రి (స్వర రంజని), అరవింద్ కుమార్ గౌడ్(టీడీపి),శ్యాం సుందర్‌రెడ్డి(నిత్య ఆర్ట్స్),లక్ష్మిశాంతి(సంగీత సారథ్యం)–కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారని తెలిపారు. శారద,అనురాధ, శకుంతల, శకుంతల, శోభారాణి, మాల్యాద్రినరసింహ, మధుసూదన్‌రావు, నవీన్, శ్రీనివాసాచారి తదితరలు పాటలు ఆలపిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## నామాలగుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన చైర్మన్, ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు వీరాంజనేయ స్వామి వేదస్థానంలో నూతన చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆండాలు, ఈ.వో. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన చైర్మన్‌గా కాచం రామును ధర్మకర్తల మండలి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం ఆయన ప్రమాణ స్వీకారం చేసి ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులుగా కైలాస్ అరుణ్ కుమార్, మున్నూరు చందు, బి. నరేష్, కె. సాయి కుమార్, ఆర్. ప్రతాప్, పి. పవన్ కుమార్, షామాల్ రమణిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నరు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మల్కాజిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సహకరించండి

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినతి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని స్థానిక శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో తరలి వెళ్లి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా నియమితులైన వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎ స్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మల్కాజిగిరి నియోజకవర్గానికి సంబంధించిన ధీర్ఘకాలిక సమస్యలు, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వినతి పత్రాలు అందజేశారు. నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న, తక్షణం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఏఓసీ వద్ద అదనపు రోడ్ల నిర్మాణం, సీఆర్ఎంపీ కింద రోడ్ల నిర్మాణం, మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీలకు సంబంధించి న ట్యాంక్ నిర్మాణం, చెరువుల ఆధునికరణ, పరిరక్షణ చర్యలు, ఆర్ కె పురం ఫ్లైఓవర్ నిర్మాణానికి రీ-అలైన్ మెంట్ చేసి పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసు లకు మేలు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిఫెన్స్ భూమిలో నివసిస్తున్న 16 మంది పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి, మచ్చ బొల్లారం డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను పరిరక్షించి, అక్కడ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తక్షణమ తరలింపు, హిందూ-ముస్లిం స్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పన, వాటి పరిరక్షణ చర్యలు, కాలనీలలో జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మి కుల నియామకం, సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కులు వంటి అభివృద్ధి పనులకు తక్షణ మంజూరు, జీహెచ్ఎంసీ డీలిమి టేషన్ మార్పుల నేపథ్యంలో ప్రజల సౌలభ్యం కోసం సర్కిల్ కార్యాలయాల్లో డివిజన్ సరిహద్దుల సవరణ గురించి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అమీనుద్దీన్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, గౌస్ ఇమ్రాన్, శ్రీధర్ గౌడ్, ఇబ్రహీం, హేమంత్ పటేల్, మారుతి ప్రసాద్, పవన్, ప్రశాంత్ రెడ్డి, జె.కే. సాయి కృష్ణ గౌడ్, బంటి, జనార్ధన్, అర వింద్, రాజేష్ గౌడ్, వెంకటేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాంపేట సర్కిల్‌లో చెత్త తరలింపుపై గందరగోళం: ప్రసాద్ రాజు ఆందోళన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ, తరలింపు వ్యవస్థలో లోపాలు తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయని బాచుపల్లి బీజేపీ స్థానిక అధ్యక్షుడు ప్రసాద్ రాజు విమర్శించారు. షిఫ్టింగ్ యార్డ్ వద్ద ప్రణాళిక లేకుండా చెత్త పేరుకుపోవడం, డంపింగ్ యార్డ్ ఇరువైపులా రోడ్ల పక్కన చెత్త నిల్వలు పెరగడం వల్ల దోమల పెరుగుదల అధికమై ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రతరం అవుతున్నాయని పేర్కొన్నారు. సాయి నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో రోడ్లపై చెత్త వేయడం, సమయానికి చెత్త తరలింపులో జాప్యం కారణంగా పరిస్థితి దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యలపై స్పందిస్తూ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిజాంపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ, చెత్త తరలింపు కాంట్రాక్టర్ల టెండర్ల కాలపరిమితి ముగిసినా కొత్త టెండర్లు ఖరారు చేయకపోవడం వల్ల తరలింపులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. చెత్త నిర్వహణలో పారదర్శకత లోపించిందని, ప్రజల నుంచి వసూలు చేసే చార్జీలలో అసమానతలు ఉన్నాయని విమర్శించారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

డంపింగ్ యార్డ్ సమీపంలో కాలేజీ భవనం నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని షిఫ్టింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే యార్డ్ వద్ద పేరుకుపోయిన చెత్త నిల్వలను తక్షణమే తొలగించాలని, రోడ్ల పక్కన చెత్త పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు నారాయణమూర్తి, గజ్జలు సంతోష్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, కోశాధికారి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ తొలి కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి జి. సృజనను టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాదాపూర్‌లోని న్యాక్ బిల్డింగ్‌లో ఉన్న సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.

ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి లక్ష్యాలతో జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించడం ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన ఆయన, కూకట్‌పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాల అరికట్టడం, రోడ్ల మరమ్మత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై కార్యాచరణ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషనర్ జి. సృజన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



నగరాభివృద్ధి, ప్రజాసేవల మెరుగుదలకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# జల వాయు విహార్ కాలనీలో సీసీ రోడ్డు పనుల పరిశీలన



కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ రోడ్ నంబర్ 1 ? 2లో సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాలనీ వాసులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, కాలనీ వాసులతో చర్చించి అధికారులకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు. పనుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. డివిజన్‌లో అత్యవసరం ఉన్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని చెప్పారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నార్నె శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, సంబంధిత సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎలైట్ మ్యాట్రిమోని తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ఎలైట్ మ్యాట్రిమోని తమ మొట్టమొదటి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. మ్యాట్రిమోని.కామ్ సీఈఓ మురుగవేల్ జానకిరామన్ ఈ కేంద్రాన్ని ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. 4,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో ఉన్నత వర్గాలకు వ్యక్తిగత, గోప్యమైన మ్యాచ్‌మేకింగ్ సేవలు అందించనున్నారు. అనుభవజ్ఞులైన రిలేషన్‌షిప్ మేనేజర్లు ప్రొఫైల్ ఎంపిక నుంచి కుటుంబాల మధ్య సమావేశాల వరకు పూర్తి సహాయం అందిస్తారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ప్రారంభం సంస్థ విస్తరణలో కీలక మైలురాయని పేర్కొన్నారు. ఎలైట్ కుటుంబాలకు నమ్మకమైన, పారదర్శక సేవలను అందించడమే లక్ష్యమని తెలిపారు. ఎలైట్ మ్యాట్రిమోని 2008 నుంచి దేశంలోని సంపన్న కుటుంబాలకు సేవలందిస్తూ, విశ్వసనీయ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది.

# శ్రీరామ్ ఫైనాన్స్ శ్రీ ఆరంభ్ లోన్స్ క్యాంపెయిన్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : శ్రీరామ్ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన శ్రీరామ్ ఫైనాన్స్(ఎస్ఆఫ్ఎల్) తన కొత్త సమగ్ర క్యాంపెయిన్ శ్రీ ఆరంభ్ లోన్స్‌ను ప్రారంభించినట్లు శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్కెటింగ్ ఎలిజబెత్ వెంకటరామన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వాహన ఫైనాన్సింగ్‌తో పాటు టైర్, ఇంధనం, చలాన్, ఇన్సూరెన్స్, రిపేర్ సపోర్ట్ వంటి సేవలను ఒకే పద్ధతిలో అందిస్తూ కమర్షియల్ వాహన రుణాల విస్తృత శ్రేణిని బలోపేతం చేస్తోందన్నారు. ఈ క్యాంపెయిన్ ట్రక్ డ్రైవర్ల నిత్యజీవిత సవాళ్లను ప్రతిబింబిస్తూ శ్రీ ఆరంబ్ కేవలం వాహన రుణంగా కాకుండా వారి వ్యాపార ప్రయాణాన్ని ముందుకు నడిపించే ఆర్థిక భాగస్వామిగా ప్రతిష్టిస్తోందని చెప్పారు. ఇంధన ఖర్చులు, నిర్వహణ సమస్యలు లేదా అనుకోని అంతరాయాల వంటి రహదారి సవాళ్లు వచ్చినప్పటికీ, సరైన ఆర్థిక సహాయం ఉంటే మళ్లీ కొత్తగా ప్రారంభించే అవకాశంగా మారుతాయని ఈ క్యాంపెయిన్ సందేశాన్ని హైలైట్ చేస్తోందని చెప్పారు. ట్రక్ డ్రైవర్లు, చిన్న ఫ్లీట్ యజమానులు భారతదేశ లాజిస్టిక్స్ వ్యవస్థకు వెన్నెముక లాంటివారని అన్నారు. శ్రీ ఆరంభ్ ద్వారా తాము కేవలం వాహన ఫైనాన్సింగ్‌కే పరిమితం కాకుండా, ట్రక్కింగ్, రవాణా సమాజానికి చెందిన ప్రతి ఒక్కరి వ్యాపార జీవితానికి పూర్తి మద్దతు అందించడమే తమ లక్ష్యం అన్నారు.

# హైకోర్టు తీర్పును స్వాగతించిన ఉద్యమకారులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నేడు తెలంగాణ ఉద్యమకారుల కల నెరవేర్చిన హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు జనిగే విష్ణువర్ధన్ అన్నారు. కోర్టులో ఉద్యమకారుల తరఫున వాదించిన న్యాయవాదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారులు ఎల్బీనగర్ చౌరస్తా లోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతయాదిరెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఆడాల యాదయ్య, ఈదుల పరశురాం, ఘోర శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మారోజు రామాచారి, దేవరకొండ నరేష్ చారి, ఉపేందర్ యాదవ్, బింగు శ్రీనివాస్, బర్రె రాజ్ కుమార్, మామిడి కిషోర్, పెద్ద ఎత్తున ఉద్యమకారులు విచ్చేసి తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన శ్రీకాంత్ చారి కి ప్రొఫెసర్ జయశంకర్ సార్, మహనీయులకు ఎల్బీనగర్ సర్కిల్లో పూలమాలలు అర్పించి నివాళులర్పించడం జరిగింది. ఉద్యమకారుల పక్షాన హైకోర్టులో నిలబడ్డ ఉద్యమకారుల తరఫున వాదించిన న్యాయవాదులకు ప్రత్యేకంగా తెలంగాణ ఉద్యమం వందనాలు. ఈ ఒక ఘనత ప్రత్యేకంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గం వివిధ జిల్లాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఉద్యమకారులకి ఈ విజయం అంకిత మని పేర్కొన్నారు.

# బిజెపి నాయకులపై దాడులకు నిరసనగా వనస్థలిపురంలో మౌన నిరసన

## అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవు

## బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో బిజెపి తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపిలపై దాడులు, రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు అక్రమ అరెస్టులను ఖండిస్తు వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటం క్రాంతి ఆధ్వర్యంలో వనస్థలిపురం కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద మౌన నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు ఆత్మ గౌరవ పోరును ఆపలేవని, అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలన నడిపిస్తుందని, అవినీతిని ప్రశ్నించినందుకు దాడులు చేయడం హేయమైన చర్య అని, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై దాడిని ప్రజాస్వామ్య వాదులందరు ఖండించాలన్నారు. రజాకార్ల వారసులకు కొమ్ముకాస్తు హిందువులపై దాడులను ప్రోత్సహిస్తు దేవాలయాల ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు ఉండవు ప్రజలు ఆలోచించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ముక్త కంఠంతో ఖండించాలని వనపల్లి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కివేయడం సరైంది కాదని, ప్రజల సమస్యలపై ప్రశ్నించిన



నాయకులను అక్రమ కేసులతో ఇరికించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అక్రమ అరెస్టులను విరమించుకొని చట్టపరమైన విధానాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్పాల్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నూతి శ్రీనివాస్, తడకమల్ల విజయ్‌కుమార్, చిట్టిపోలు రవికుమార్, ఆది నరసింహారావు, వీరస్వామిగౌడ్, అరుణ్‌జోగి, అనిల్‌కుమార్, మాధవి, నీరజ, సదాలక్ష్మి, మధుకర్‌గౌడ్, మహేష్‌గౌడ్, హరిచరణ్, దుర్గాప్రసాద్, సాయి, చెన్నయ్య, భాస్కర్, కిరణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టు కాలనీలో వైభవంగా వర సిద్ది వినాయక స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు

## సోమవారం ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహై కోర్డు కాలనీలోని శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి వార్షికో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగడం సంతోషదాయకమని, ఉత్సవాలను వైభవోపేతంగా జరిపిస్తున్న ఆలయ కమిటి, కాలనీ కమిటి ప్రతినిధులు, కాలనీ భక్తులు అభినందనీయులని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక ఉత్సవాల ద్వారా ఐక్యత, సామాజిక సౌహార్దం ప్రతి ఒక్కరి జీవితాల్లో నిలవాలని, తద్వారా పరస్పర సహకారం, స్నేహభావం మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు కాలనీ అధ్యక్షులు బాదం శ్రీనివాస్, శ్రీ వరసిద్ది వినాయక స్వామి ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు, కోశాధికారి బి. సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి ప్రసాదరావు, కాలనీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇండియా స్కిల్ కాంపిటీషన్ వేదికగా తెలంగాణను స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి

## తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఇండియా స్కిల్ కాంపిటీషన్ వేదికగా తెలంగాణను స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి అన్నారు. ఇండియా స్కిల్ కాంపిటీషన్ 2025--26 సౌత్ రీజినల్ కాంపిటీషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలు జాతీయ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, మిస్టరీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ ఫెన్యూర్ షిప్ సంరక్షణలో నిర్వహించబడ్డాయి..ఫిబ్రవరి 21--23 తేదీల్లో జరిగిన ఈ పోటీలను చైర్మన్ సందర్శించి, విద్యార్థుల సాంకేతిక ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్డీసీ సీఈఓ అరుణ్ కుమార్ పిళ్లైతో సమావేశమై, తెలంగాణ విశ్వవిద్యాలయాలలో రంగానుసార నైపుణ్య



కార్యక్రమాల విస్తరణ, ఇంటర్న్‌షిప్--అప్రెంటి స్‌షిప్ వ్యవస్థల బలోపేతంపై చర్చించారు. “రైజింగ్ తెలంగాణ 2047” లక్ష్యానికి అనుగుణంగా, పరిశ్రమ అవసరాలకు సరిపోయే స్కిల్ ఆధారిత ఉన్నత విద్య ద్వారా తెలంగాణను దేశంలో ప్రముఖ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కృషి కొనసాగిస్తోందని ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి తెలిపారు.

# ‘బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి’



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 20శాతం నిధులు కెటాయించాలని విద్యాపరిరక్షణ కమిటీ పేర్కొంది. ఎస్వీకే బాగ్‌లింగంపల్లిలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రొ.కే.చక్రధర్‌రావు, డా.కే.లక్ష్మీనారాయణ, సీపీఐ నగరకమిటీ కార్యదర్శి స్టాలిన్, గోవర్ధన్ -న్యూడెమెక్రసీ, హన్మేష్-మాస్‌లైన్,రవి-యూటీఎఫ్, ఆర్.వెంకట్‌రెడ్డి, డా.రాజిరెడ్డి, కే.రవిచందర్, ఎం.రఘుశంకర్‌రెడ్డి, టి.లింగారెడ్డి, తిరుపతి పాల్గొన్నారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో 15శాతం నిధులు కెటయిస్తామని చెప్పి కనీసం 7.5 శాతం కూడా కెటాయించలేదని సమావేశంలో నేతలు ఆరోపించారు. ఐక్య ఉద్యమాలతో, సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బడ్జెట్‌లో అధిక నిధులు కెటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో 14.7శాతం సగటున నిధులు కెటాయించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు లేవని వారు వాపోయారు.

# ఒకే రోజులో 48 క్లినిక్‌ల ప్రారంభం

## 15 ఏళ్ల మైలురాయిని చేరుకున్న క్లోవ్ డెంటల్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద డెంటల్ నెట్‌వర్క్ అయిన క్లోవ్ డెంటల్, తన 15 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఒకే రోజులో 48 కొత్త క్లినిక్‌లను ప్రారంభించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ భారీ విస్తరణతో సంస్థ ప్రస్తుతం 26 నగరాల్లో మొత్తం 715 క్లినిక్‌లకు చేరుకుంది. సుమారు 1,700 మందికి పైగా వైద్యులు మరియు 1,100 మంది డెంటల్ అసిస్టెంట్ల మద్దతుతో, గత 15 ఏళ్లలో క్లోవ్ డెంటల్ దాదాపు 3.5 మిలియన్ల మంది రోగులకు అత్యుత్తమ దంత వైద్య సేవలను అందించింది. సంస్థ తన అన్ని క్లినిక్‌లలో స్టాండర్డైజ్డ్ క్లినికల్ ప్రోటోకాల్స్, కఠినమైన హైజీన్ ప్రమాణాలు మరియు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నిర్ణయ వ్యవస్థలను అమలు చేస్తోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా రోగులందరికీ ఒకే విధమైన ధరలు , పారదర్శకమైన చికిత్స అందుబాటులోకి వస్తోంది. వ్యవస్థీకృత డెంటిస్ట్రీలో నైతికత మరియు నాణ్యతకు పెద్దపీట వేస్తూ, ప్రతి రోగికి 1,700 మంది నిపుణుల సమిష్టి జ్ఞానాన్ని చికిత్స రూపంలో అందించడమే తమ లక్ష్యమని సంస్థ సీఈఓ అమరిందర్ సింగ్ పేర్కొన్నారు.

# బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో ఈస్ట్ ఆనం ద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డినగర్ లో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ప్రారంభమైన బాక్స్ డ్రైన్ నిర్మా ణ పనులను సోమవారం మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, బాబు, సత్తిరెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,శాస్త్రి, వినయ్ కుమార్,మహేశ్ కుమార్,సునీల్,అశోక్ కుమార్, బల్వంత్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రీతి కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

## సుచిత్రలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని సుచిత్ర సర్కిల్ పరిధిలో యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలందిస్తున్న ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ తమ నాల్గవ శాఖను సుచిత్ర సర్కిల్, కొంపల్లి ప్రాంతంలో 50 పడకల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ద్వారా సుచిత్ర, కొంపల్లి, ఆల్వాల్, బొల్లారం తదితర ఉత్తర హైదరాబాద్ ప్రాంత ప్రజలకు కిడ్నీ, మూత్రవ్యవస్థకు సంబంధించిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. చంద్ర మోహన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో తాజా తరం మంత్రా రోబోటిక్ సర్జరీ సిస్టమ్ 3.0, అలాగే కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ చికిత్సలకు ఉపయోగించే 160 వాట్స్ హోల్మియం లేజర్ సాంకేతికతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రెండు అత్యాధునిక వైద్య సదుపాయాలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో అరుదైన విషయమని నిర్వాహకులు పేర్కొన్నారు. జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, వాటిని తొలిదశలో గుర్తిస్తే కిడ్నీ వైఫల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. సమాజానికి అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్యం అందించడమే తమ లక్ష్యమని డా. చంద్ర మోహన్ స్పష్టం చేశారు. ఈ విధానాల వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రూపా పుట్టా మాట్లాడుతూ, తక్కువ నొప్పితో త్వరగా కోలుకునేలా మినిమల్లి ఇన్వేసివ్, రోబోటిక్ శస్త్రచికిత్సలపై ఆసుపత్రి ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ ఇప్పటికే కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్, కొండాపూర్ కేంద్రాల్లో సేవలందిస్తుండగా, సుచిత్ర కేంద్రం ద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కిడ్నీ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్ (ఎంపీ), కేపి వివేకానంద గౌడ్, ఆర్కేపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు, కార్పొరేటర్ భారత్‌సింహా రెడ్డి పాల్గొన్నారు. గౌరవ అతిథిగా సీనియర్ యూరాలజిస్టు డా. ఎం.ఎ. రావూఫ్ హాజరయ్యారు. కిడ్నీ స్పెషలిస్టులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా వాణిలో అడ్డగుట్ట వాసుల గోడు డ్రైనేజీ, నీటి సమస్యలపై హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి వినతి





కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ అడ్డగుట్ట కాలనీ లో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అడ్డగుట్ట ప్రాంత నివాసితులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమాన్ని ఆశ్రయించారు. వెస్టన్ హిల్స్ పరిధిలోని అడ్డగుట్ట కో-ఆప్ సొసైటీ ప్లాట్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు హాజరై పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతినిధులు సమర్పించిన వినతిలో ముఖ్యంగా డ్రైనేజీ లైన్ల తరచూ మూసుకుపోవడం, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్, అలాగే నీటి సరఫరా కొరత అంశాలను ప్రస్తావించారు. డ్రైనేజీ అడ్డంకుల కారణంగా కాలనీలో అస్వచ్ఛత నెలకొని, దుర్వాసన సమస్య తీవ్రతరం అవుతోందని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తక్షణ పరిశీలన చేపట్టి అడ్డంకులను తొలగించాలని కోరారు.

అదేవిధంగా పాతబడిన డ్రైనేజీ లైన్లను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైతే అప్‌గ్రేడ్ చేయాలని, ప్రమాదాలకు దారితీస్తున్న మ్యాన్‌హోల్స్‌ను సరిదిద్దాలని వినతిలో పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పైప్‌లైన్ పరిమాణాలను పెంచాలని కూడా సూచించారు. కాలనీలో తగినంత తాగునీటి సరఫరా లేకపోవడం వల్ల నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూ, నిరంతర మరియు సమృద్ధి నీటి సరఫరా కల్పించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి అధికారులు సమస్యలను నమోదు చేసి, సంబంధిత విభాగాల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు వల్లభనేని మాట్లాడుతూ, ప్రజా వాణి కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలకు బోర్డు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మల్కాజిగిరిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

## ప్రజావాణిలో.. జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరిలో గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు, జిహెచ్ఎంసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలను కలిసి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ గతంలో మల్కాజిగిరి చౌరస్తా సమీ పంలో ఉన్న పాత మున్సిపల్ ఆఫీసు ప్రాంగ ణంలో ఉన్న గ్రంథాలయాన్ని, ఇందిరా భవన్ నిర్మించే సమయంలో వేరే ప్రాంతానికి తరలిం చారని తెలిపారు. అది కూడా మూతబడి పోయిందని, దీంతో ప్రస్తుతం మల్కాజిగిరిలో లైబ్రరీ లేక, ఎంతో మంది వివిధ ఉద్యోగ పరీక్షలకి సన్నద్ధం అవుతున్న పేద విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి జిల్లాలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిహెచ్ఎంసి వారు ఇందిరా భవన్లో ఖాళీగా ఉన్న భాగాన్ని లైబ్రరీ కోసం కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్య క్షుడు టి.వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయ కులు బికే శ్రీనివాస్, నిరంజన్, పిట్టల శ్రీనివా స్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు నోరి సత్య మూర్తి, పోతుల వినోద్ యాదవ్, ప్రవీణ్, జీడి.సంపత్ గౌడ్, యూసఫ్, నాయకులుమబ్బు బాయ్, ఫరీద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయలకోసం సిఎంకు పెన్షనర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అయ్యా సీఎం గారూ.. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారమౌతాయనీ ఆశించాం. కానీ అందుకు భిన్నంగా విశ్రాంత జీవితంలో కూడా అవిశ్రాంత పోరాటాలే కాదూ.. కలలో కూడా ఊహించలేదూ.. పెన్షనర్లే వయోభారం కూడా లెక్క చేయ్యకుండా రోడ్లెక్కిన పరిస్థితీ.. కనీసం హెల్త్ కార్డుల్లేక చాలా మంది అనారోగ్యం పాలయ్యారు. సుమారు 66 మంది పెన్షన్ బకాయిలు చేతి కందకుండానే అర్ధాంతారంగా చనిపోయారనీ, మరి కొందరు అంపశయ్యపై కొన ఊపిరితో పోరాడుతున్నారనీ సమాచారం? డిఎ లన్నీ పెండింగ్‌లోనే?పిఆర్‌సి వేసి మూడు సంవత్సరాలు పూర్తికావసున్నా.. నూతన పిఆర్‌సి ముచ్చటే లేదూ.. కావున తక్షణమే జెడ్‌పిటిసి, ఎంపిటిసి , హైదరాబాద్ ఋన్సిపల్ ఎన్నికలషెడ్యూల్ విడుదల కాక ముందే 5 పెండింగ్ డిఎ / డిఆర్‌ఎస్‌లు ప్రకటిస్తూ.. వెంటనే నూతన పిఆర్‌సి ప్రకటించాలనీ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ.. 1. తక్షణమే ప్రభుత్వం అన్నీ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులపై వైద్యం అందించాలీ. 2. అభయహస్తం మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా తక్షణమే పెండింగ్ 5 డిఎ/ డిఆర్ లు 1)1-1-2024.2)1-7-2024,3) 1-1-2025,4) 1-7-2025, 1-1-2026 నూతన వెంటనే ప్రకటించాలీ.3. 398/-స్పెషల్ టీచర్లకూ నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలీ.4. 2024 తర్వాత రిటైరైన పెన్షనర్లకూ పెండింగ్ బకాయిల ఏక మొత్తంగా మంజూరు చేయాలీ.5. పెన్షనర్ల సమస్యలు తక్షణ పరిష్కారానికై పెన్షనర్ల ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పెన్షనర్లు కోరారు.

# ఆల్విన్ కాలనీ సర్కిల్ ఆఫీస్ నేమ్ బోర్డు మార్పు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ కార్యాలయంలో నేమ్‌బోర్డును "సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్"గా మార్చినట్లు ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ప్రశాసన పరమైన మార్పుల నేపథ్యంలో నేమ్‌బోర్డు నవీకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ఈ మార్పు అమలు చేసినట్లు వెల్లడించారు.

# వివేకానంద నగర్‌లో పారిశుద్ధ్య తనిఖీలు

## చెత్త వేయడంపై జరిమానాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పారిశుధ్య నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు.

వివేకానంద నగర్ ప్రధాన రహదారిపై ఉదయం పారిశుధ్య తనిఖీలు నిర్వహించి, రోడ్డుపై చెత్త వేయడంపై సంబంధిత వ్యక్తులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎఈ ఎస్ డబ్ల్యూ ఎం, ఎస్ఆర్పి అధికారులతో కలిసి రోడ్లపై వ్యర్థాలు వేయవద్దని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ పనితీరును పరిశీలించారు. స్థానిక దుకాణ యజమానులకు తమ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులతో కలిసి ఉప కమిషనర్ చాముండేశ్వరి పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ ఎల్బీనగర్ జోన్ యూనియన్ సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ ఎల్బీనగర్ జోన్ యూనియన్ సమావేశం ఎల్బీనగర్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు చికెన్ సెంటర్ యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ నిబంధనల ప్రకారం ఒక చికెన్ షాప్‌కు మరో చికెన్ షాప్‌కు మధ్య కనీసం 350 మీటర్ల దూరం ఉండాలని, అలాగే పౌల్ట్రీ కంపెనీలు నేరుగా కంపెనీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేయరాదని డిమాండ్ చేశారు. కొత్తగా చికెన్ షాప్ ప్రారంభించాలనుకునే వారు సంబంధిత ఏరియా యూనియన్‌ను సంప్రదించి యూనియన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా పౌల్ట్రీ కంపెనీలు చికెన్ సెంటర్ యజమానులకు సరైన రేటు మార్జిన్ ఇవ్వాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో కంపెనీలు యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని, అటువంటి సంస్థలపై తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ తరఫున చర్యలు తప్పవని యూనియన్ నేతలు స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, చికెన్ సెంటర్ యజమానుల న్యాయమైన డిమాండ్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రావు, ఎల్బీనగర్ యూనియన్ అధ్యక్షుడు నెల్లుట్ల శేఖర్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఖాజావలి, కోశాధికారి ఆవుల నాగరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్మశాన వాటికలో తాగునీటి సమస్యలపై అధికారులకు వినతిపత్రం





కొండాపూర్,మేజర్ న్యూస్ : స్మశాన వాటికలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆంజనేయులు సాగర్ ప్రజావాణిలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల లేమి, శుభ్రత లోపం, సరైన లైటింగ్ లేకపోవడం, రహదారి సౌకర్యం లేకపోవడం, తాగునీటి సదుపాయం అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించి స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని కోరారు. అదేవిధంగా, వేసవి కాలం ప్రారంభం కావడంతో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. సిద్దిక్ నగర్, బంజారా బస్తి, పీజేఆర్ నగర్, రాజీవ్ నగర్, గుల్షన్ నగర్ తదితర బస్తీలలో నీటి కొరత లేకుండా అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి నిరంతర సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజల మౌలిక అవసరాల పరిష్కారానికి అధి కారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి , నాయకులు సంతోష్ , రాము , శ్రీను రు, భాస్కర్ రెడ్డి , జీ నరసింహ, తిరుపతయ్య సాగర్, రామకృష్ణ , భీం సాగర్ , రాజేందర్ రెడ్డి, వీరేష్ , విజేందర్ , రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను సంబంధింత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి జిల్లా కలెక్టర్ పాల్గొని,నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆర్జీలపై అధికారులు,ప్రజలు అందజేసిన దరఖాస్తులను శాఖలవారిగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. సి.ఎం. ప్రజావాణి, వాట్సాప్‌ద్వారా వృద్దులు చేసుకున్న దరఖాస్తులకు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె తెలిపారు. పెండింగ్ ఆర్జీలను సమీక్షించి వాటిని వేగవంతంగా పరిశీలించాలని ఆమె సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 277 ఆర్జీలను ప్రజలనుంచి స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. డా. సురేందర్,హౌజింగ్ పి.డి. ఆశోక్ చక్రవర్తి,ఆర్డీవో కె. రామకృష్ణ, డిఎంహెచ్ డా. వెంకటి, స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు జి. ఆశన్న,ప్రవీణ్‌కుమార్,ఇలియాస్ అహ్మద్, కోటాజీ, పరిశ్రమల జి.ఎం. పవన్‌కుమార్, జిల్లా అధికారులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**–జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఐసిడిఎస్ పి.ఓ.యూనిట్,ఎన్జీవో సౌజన్యంతో చేపట్టే బాల్య వివాహ విముక్తి రథాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతోకల్సి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు ,మురికివాడలు,పబ్లిక్ అధికంగా ఉన్న సర్కిల్‌లలో ప్రజలకు ఏక్కువగా బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కల్పించాలన్నారు. చిన్న వయస్సులో బాలికలు పెళ్ళిళ్లపై జరిగే నష్టాలను క్లుప్తంగా వివరించాలని, బేటి బచావో-బేటి పడావో అనే నినాదంను ముందుకు తీసుకెళ్ళా లన్నారు. జిల్లాలోని ఈ వాహన ద్వారా 100 రోజులపాటు ఆనేక ప్రాంతాల్లో సంబంధిత అధికారులతో అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.వో. నాగ మణి, డి.సి.పి.ఓ. శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులా?! - గీతా మూర్తి ఆగ్రహం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి సర్కార్ చేసే అక్రమాలు గురించి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి మండి పడ్డారు. కామారెడ్డి జిల్లాలో తన తండ్రి నుండి వస్తున్న సేవ ను పుణికి పుచ్చుకున్న ప్రస్తుత బీజేపీ శాసన సభ్యులు కే వెంకట రమణ రెడ్డి ని అభాసు పాలు చేసే విధంగా కాంగ్రెస్ మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ ఆటలు ఇక సాగవు అని ఆమె అన్నారు. ఒక మాజీ ముఖ్య మంత్రి ని, ఒక ముఖ్య మంత్రిని ఓడ గొట్టిన ఘనత వెంకట రమణ రెడ్డి దే అని పేర్కొన్నారు. కామారెడ్డి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయి కాబట్టి ఆయన అక్కడ ఇద్దరు పెద్ద నేతలను ఎదుర్కొని గెలిచారన్నారు. ఇప్పటికీ కామారెడ్డి జిల్లా లో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆయన చేస్తున్నారని, ఇది చూసి కడుపు మండి షబ్బీర్ అలీ కొత్త నాటకాలు మొదలు పెట్టారని గీతా మూర్తి చెప్పారు. ఎప్పటికైనా ప్రజలు నిజం తెలుసుకుంటారని, వారి వైపే వెంకట రమణ రెడ్డి ఉన్నారని ఆమె వ్యక్తం చేశారు. ఈ రోజు కూడా వెంకట రమణ రెడ్డి అక్కడి జిల్లా కలెక్టర్ కు ఆర్‌టిఐ ద్వారా దరఖాస్తు చేసి ఏవైతే షబ్బీర్ అలీ ఆరోపణ చేసారో వాటి మీద వారం లోపల జవాబు ఇవ్వాలని సూచించారు అని ఆమె గుర్తు చేశారు.

# సుధాకర్‌కు ఘనంగా అభినందన సభ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిచంద్రన ఐఏఎస్.**

**టీజీవో సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సోమవారం రోజు సుధాకర్ జిల్లా క్రీడా అధికారి పదవి విరమణ ఈనెల 28 ఫిబ్రవరి 2026 పదవి విరమణ ఉండగా అడ్వాన్స్ గా టీజీవో సంఘం ఆధ్వర్యంలో తాను చేసిన సేవలను కొనియాడుతూ తనకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై తన అభినందించడం జరిగింది. అలాగే సీఐ కృష్ణ యాదవ్ అధ్యక్షులు టీజీవో హైదరాబాద్ జిల్లా వారు ఈ కార్యక్రమానికి హాజరై జిల్లాకు జిల్లా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు కొట్టాజి ,ఆశన్న, పవన్, రాజేందర్, వెంకట్, జగన్నాథరావు, రోహిణి ,ఇందిరా, వందన అలాగే కలెక్టర్ సిబ్బంది రామకృష్ణ ఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# భారతీయ మజ్దూర్ సంఘ్ 25న దేశవ్యాప్తంగా ఆందోళన దినం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 25ను "ఆందోళన దినం"గా పాటించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పిలుపునిచ్చింది. పూరి, ఒడిశాలో నిర్వహించిన 21వ అఖిల భారతీయ మహాసభ తీర్మానాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా దేశంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బీఎంఎస్ అనుబంధ యూనిట్లు ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, గేట్ మీటింగులు నిర్వహించనున్నాయి. వివిధ రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ఆందోళనల లక్ష్యమని పేర్కొంది.కార్మికుల పలు కీలక సమస్యలను బీఎంఎస్ వరుసగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ తగిన స్పందన లభించలేదని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు తక్కువ పారితోషికంతో పనిచేస్తుండగా, అంగన్వాడీ సిబ్బంది ఇప్పటికీ "స్కీమ్ కార్మికులు"గానే పరిగణించబడుతున్నారని పేర్కొంది. ఎనిమిది రాష్ట్రాల్లోని నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ మిల్లుల కార్మికులకు కరోనా తరువాత పూర్తిస్థాయి వేతనాలు లభించకపోవడం, రాంచీలోని హెవీ ఇంజినీరింగ్ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం వంటి అంశాలను కూడా ప్రస్తావించింది.అలాగే ఈ పి ఎస్ -95 కింద కనీస పెన్షన్ రూ 1,000గానే కొనసాగుతుండటం వల్ల లక్షలాది పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, దాన్నిరూ 7,500కు పెంచాలని డిమాండ్ చేసింది. బ్యాంకు ఉద్యోగుల ఐదు రోజుల పని విధానం అమలు, కార్మిక చట్టాల కఠిన అమలు, లేబర్ కోడ్‌లలో కార్మికులకు అనుకూల సవరణలు, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తక్షణ నిర్వహణ వంటి ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చింది. అలాగే ఈ ఎస్ ఐ , ఈ పి ఎస్ కవరేజీ విస్తరణ, బోనస్ అర్హత పరిమితి సవరణ, పథక మరియు కాంట్రాక్ట్ కార్మికుల స్థిరీకరణ, నియామక నిషేధం ఎత్తివేత వంటి అంశాలను స్పష్టం చేసింది ఈ ఆందోళన దినంలో భాగంగా బీఎంఎస్ యూనిట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలుపుతూ, గౌరవ ప్రధానమంత్రి, కేంద్ర కార్మికశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ప్రకటించింది. దేశాభివృద్ధి, కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ అఖిల భారత అధ్యక్షులు ఎస్. మల్లేశం, తెలంగాణ ప్రధాన కార్యదర్శి టి. రాంరెడ్డి, హైదరాబాద్ అధ్యక్షులు ఎం. రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వి. రమేష్, జీహెచ్ఎంసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. కృష్ణ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా విద్యా శాఖలో విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి అధికార-సిబ్బందిమీద

# బదిలీ వేటు వేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా విద్యా శాఖలో మొట్ట మొదటిసారిగా కిందిస్థాయి అధికార,సిబ్బందిని భారీ ఏత్తున బదిలీలకు హైదరాబాద్ కలెక్టర్ హరిచందన శ్రీకారంచుట్టారు. ఇటీవల బండ్లగూడ మండలం జోన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసిందే. అంతేగాక,మండల జోన్ల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి సిబ్బంది, ప్రధానంగా అప్రోవల్స్ ఆఫ్ స్కూల్ పర్మిషన్స్,స్టాఫ్ ఇష్యూస్,ఇష్యూన్స్ ఆఫ్ నో అబ్జక్షన సర్టిఫికేట్ (ఎన్‌ఓసి),గ్రాంట్ ఆఫ్ ఏక్స్‌టెన్షన్ ఆఫ్ టెంపొరరీ రికాగ్నిషన్ (ఈ.టి.ఆర్.),ప్రాసెసింగ్ ఆఫ్ రిటైర్‌మెంట్ ప్రొపొసల్స్ వాటిపై అధికంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో,ఒక్కసారిగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఈ విషయాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకుని,గత నాలుగు రోజుల క్రితం జిల్లాలోని అన్ని జోన్లలో విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి అధికార,సిబ్బందిమీద బదిలీ వేటు వేశారు. బదిలీ వేటు పడిన వారిలో ప్రధానంగా డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్లు,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్, జూనియర్ అసిస్టెంట్లు,రికార్డ్ అసిస్టెంట్లులు ఉన్నారు. బదిలీ అయిన డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... అమీర్‌పేట్ జోన్ డిప్యూటీ ఈ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. విష్ణువర్ధన్‌రెడ్డి స్థానంలో నూతనంగా జె. ప్రసన్న,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి. లక్ష్మి సరిత స్థానంలో నూతనంగా మహ్మద్ నూరుద్దీన్, ఖురేషి,బహదూర్‌పురా డిప్యూటీ ఈ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న పోమ్యా నాయక్ స్థానంలో డి. సుకన్య,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. సంతోష్‌కుమార్ స్థానంలో పి. లక్ష్మి సరిత, బండ్లగూడ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న పి. వీరా లక్ష్మి స్థానంలో బి. వేంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. చార్మినార్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న సుజాత స్థానంలో కె. శ్రవన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ మజ్హర్ స్థానంలో ఎం. సంతోష్‌కుమార్, గోల్కొండ జోన్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న పరమేశ్వరమ్మ స్థానంలో ఆర్. బాలు నాయక్,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ నసీరుద్దీన్ స్థానంలో సయ్యద్ మజ్హర్, హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న ఆస్రా ఫాతీమా స్థానంలో ఎం. సామ్యూల్ రాజు,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ షాఖేర్ స్థానంలో మహ్మద్ నసీరుద్దీన్,ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న ఎం. సామ్యూల్ రాజు స్థానంలో ఆస్రా ఫాతీమా, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ తఫీఖ్ అహ్మద్ స్థానంలో మహ్మద్ షాఖేర్,మారెడ్‌పల్లి జోన్ డిప్యూటీ ఈ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఆర్. బాలూ నాయక్ స్థానంలో పరమేశ్వరమ్మ, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పరమేష్ స్థానంలో మహ్మద్ తఫీఖ్ అహ్మద్,ముషీరాబాద్ జోన్ డిప్యూటీ ఈ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రవణ్‌కుమార్ స్థానంలో సుజాత,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ మన్సూర అలీ స్థానంలో పర్మేష్, నాంపల్లి జోన్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న బానోత్ వేంకటేశ్వర్లు స్థానంలో పి. వీరా లక్ష్మి,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఏజాజ్ స్థానంలో మహ్మద్ మన్సూర్ అలీ, సైదాబాద్ జోన్ డిప్యూటీ ఈ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న డి. సుకన్య స్థానంలో పోమ్యా నాయక్,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. ప్రవీణ్ హేమాన్ష విశ్వాస్ స్థానంలో మహ్మద్ ఏజాజ్, సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ ఈ.వో.గా విధులు నిర్వహిస్తున్న జె. ప్రసన్న స్థానంలో నూతనంగా కె. విష్ణువర్ధన్‌రెడ్డిలు,జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ నూరుద్దీన్ ఖురేషి స్థానంలో ఆర్. ప్రవీణ్ హేమాన్ష విశ్వాస్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వీరంతా తమకు కేటాయించిన స్థానంలో పదవి బాధ్యతలు స్వీకరించి,విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తీసుకున్న బదిలీ ప్రక్రియ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో తీసుకోవడంపట్ల కాస్త విమర్శలు వినవస్తున్నాయి. బదిలీ అయిన వారిని పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేవరకు యధా స్థానంలోనే ఉంచి, పరీక్షల తర్వాత వారిని బదిలీ అయిన స్థానాలకు పంపిస్తే ఎంతో బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఏలాంటి చర్యలు తీసుకుంటారో ఏదురుచూడాలి.!

## పిల్లిగుండ్ల గ్రామంలోని దేవాలయాలన్నింటిని అభివృద్ధి చేస్తాం : సర్పంచ్ స్వాతి కాంతి రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్ : గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ స్వాతి కాంతి రెడ్డి అన్నారు. ఆదివారం రోజున గ్రామంలోని అన్ని దేవాలయాల అభివృద్ధి కోసం దేవాదాయ కమిటీని ఏర్పాటు చేశారు. పిల్లిగుండ్ల దేవాదాయ కమిటీ అధ్యక్షులుగా ధరణి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బుచ్చిరెడ్డి, ధరణి రాజు, ప్రధాన కార్యదర్శిగా నవీన్, సంయుక్త కార్యదర్శిగా మాధవరెడ్డి, ట్రెజరర్ గా కృష్ణ,వినీత్, కార్యదర్శులుగా రామచంద్రయ్య, దశరథ్, కన్వీనర్లుగా చిన్న విట్టలయ్య, విద్యాసాగర్ లను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధి కోసం గ్రామంలోని ప్రజలందరం కలిసి కలిసికట్టుగా కష్టపడి అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. గ్రామంలోని అన్ని ఉత్సవాలను గ్రామ ప్రజలతో కలసి వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరణి రమేష్, వార్డు సభ్యులు, దేవాదాయ శాఖ సభ్యులు కుమార్, అంజయ్య, వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో భారీ ఈద్ షాపింగ్ ఫెస్ట్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నెక్సస్ హైదరాబాద్ మాల్ హైదరాబాద్ నగరంలో అతిపెద్ద ఈద్ షాపింగ్ గమ్య స్థానంగా అవతరిం చేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 17 నుంచి మార్చి 22, 2026 వరకు నెలపాటు జరిగే "నెక్సస్ ఈద్ ఫెస్ట్" ద్వారా షాపింగ్, సంస్కృతి, వంటకాలు మరియు భారీ బహుమతులతో కూడిన ప్రత్యేక వేడుకలను మాల్ నిర్వహిస్తోంది. కుటుంబ సమేతంగా పండుగను ఆనందించేలా రూపొందించిన ఈ వేడుకలు, నగర ప్రజలకు ఒకే వేదికపై సమగ్ర ఈద్ అనుభూతిని అందించనున్నాయి.ఈ సందర్భంగా మాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ క్యూరేటెడ్ బ్రాండ్ స్టేషన్లు లో ప్రముఖ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, జ్యువెలరీ మరియు గిఫ్టింగ్ బ్రాండ్లు తమ ప్రత్యేక పండుగ కలెక్షన్లను ప్రదర్శించనున్నాయి. సంప్రదాయ దుస్తులు, ఆకర్షణీయమైన ఆభరణాలు, ప్రీమియం గిఫ్ట్ ఐటమ్స్ అన్నీ ఒకే పైకప్పు క్రింద గా అందుబాటులో ఉంటాయి. అదనంగా నిర్వహించే ప్రత్యేక షాప్, విన్ ఆఫర్ ద్వారా కస్టమర్లకు బంపర్ బహుమతిగా జావా బైక్, దుబాయ్‌కు పూర్తి ఖర్చుతో టూర్, అలాగే నెక్సస్ వన్ యాప్ ద్వారా హామీ బహుమతులు గెలుచుకునే అవకాశాలు కల్పించబడుతున్నాయి.మార్చి 13 నుంచి 15 వరకు జరిగే "జష్న్ ఇ హైదరాబాద్" ఈద్ కార్నివల్ వేడుకల హైలైట్‌గా నిలవనుంది. ఈ మూడు రోజుల వేడుకలో హైదరాబాద్ గ్రాండ్ ఇఫ్తార్ పార్టీ ద్వారా 25కి పైగా ఈద్ వంటకాలు, దస్తర్ఖ్వాన్ స్ట్రీట్‌లో ప్రత్యేక విందులు, రంజాన్ డెజర్ట్ స్ట్రీట్‌లో మధుర వంటకాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఇరానీ కేఫే సంస్కృతిని ప్రతిబింబించే వర్క్‌షాపులు, పిల్లలుకుటుంబాల కోసం ఎనిమిది ప్రత్యేక కార్యక్రమాలు, డ్రమర్స్ ప్రదర్శనలు, ఫ్యూషన్ సూఫీ సంగీతం, సంప్రదాయరూఫ్ నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సౌత్ సైడ్ ఈవెంట్ అరేనాలో నిర్వహించబడతాయి. అంతేకాక మాల్ అంతటా ఆకర్షణీయమైన ఈద్ డెకర్, వెలుగుల అలంకరణలు పండుగ వాతావరణాన్ని మరింత అద్భుతంగా మార్చనున్నాయి.ఈ మహోత్సవం మార్చి 22న ప్రముఖ గాయకుడు సనమ్ పూరి పాల్గొనే "సనమ్ ఇండియా టూర్" లైవ్ మ్యూజికల్ కచేరితో ముగియనుంది. ఈ గ్రాండ్ ఫైనలే హైదరాబాద్‌లోని అతిపెద్ద ఈద్ సంబరాలకు సంగీత మాధుర్యాన్ని జోడించనుంది. నగర ప్రజలు, షాపింగ్ ప్రేమికులు, సంగీతాభిమానులు ఈ వేడుకలను ఘనంగా ఆస్వాదించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ కేడెట్‌కు జాతీయ స్థాయి డీజీ ఎన్‌సీసీ ప్రశంసాపత్రం





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కే ఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ కు చెందిన ఎన్‌సీసీ కేడెట్‌కు జాతీయ స్థాయిలో విశిష్ట గౌరవం లభించింది. హైదరాబాద్, ఫిబ్రవరి 23, 2026: బీటెక్ విద్యార్థిని, 1(టి) బెటాలియన్ ఎన్‌సీసీ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన లాన్స్ కార్పొరల్ సృజన సాధు శర్మకు డైరెక్టర్ జనరల్ ఎన్‌సీసీ ప్రశంసాపత్రం (డీజీ ఎన్‌సీసీ కమండేషన్ కార్డు) ప్రదానం చేయబడింది. ఎన్‌సీసీలో అందించే అత్యున్నత గౌరవాలలో ఇది ఒకటిగా గుర్తింపు పొందింది.దేశవ్యాప్తంగా క్రమశిక్షణ, నాయకత్వం, సేవా తత్పరతలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కేడెట్లకే ఈ ప్రశంసాపత్రం ప్రదానం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ? తెలంగాణ డైరెక్టరేట్ తరఫున ఎంపికైన సృజన సాధు శర్మ, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఆమె సాధించిన విజయం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. న్యూఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే క్యాంప్ 2026 (ఆర్‌డీసీ-2026)లో ఆమె పాల్గొన్నారు. కఠినమైన ఎంపిక ప్రక్రియ, క్రమబద్ధమైన శిక్షణ, నిరంతర ప్రతిభా మూల్యాంకనాల ద్వారా ఆర్‌డీసీకి ఎంపిక కావడం గొప్ప గౌరవంగా భావించబడుతుంది. ఇదే క్యాంపస్‌కు చెందిన మరో బీటెక్ విద్యార్థి, సార్జెంట్ ఐలా వరుణ్ కూడా ఆర్‌డీసీ-2026లో డైరెక్టరేట్‌కు ప్రాతినిధ్యం వహించి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు జాతీయ ప్రాధాన్యత కలిగిన వేడుకల్లో విశేష ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్. కొనేరూ లక్ష్మణ్ హవీష్ కేడెట్లను అభినందిస్తూ, "ఇలాంటి జాతీయ గౌరవాలు క్రమశిక్షణ, కఠినమైన ఎన్‌సీసీ శిక్షణ, బాధ్యతాయుత విద్యా సంస్కృతికి నిదర్శనం. ఇది కేవలం పురస్కారం మాత్రమే కాదు; దేశసేవ పట్ల అంకితభావానికి ప్రతిబింబం" అని పేర్కొన్నారు. క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఏ. రామకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ విజయాన్ని సంస్థకు మరో మైలురాయిగా అభివర్ణించారు.

# రాష్ట్రంలో బీసీల రక్షణ చట్టం తేవాలి

● వయోజన విద్య తోబాటు .. బహుజన విద్యను బోధించాలి ● బహుజనులకు దామాష ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలి

● ఏఐబీఎస్పీ ఆలిండియా కోఆర్డినేటర్ డా. జె. పూర్ణచంద్రరావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాష ప్రకారం.. చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉంటుందో.. అప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయ కర్త డా. జె. పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం మహనీయుడు, గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా హైదారాబాద్లోని మీడియా సెంటర్, డౌన్ టౌన్ మాల్, సోమాజీగూడ ప్రెస్క్లబ్లో వేర్వేరుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డా. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో వయోజన విద్య స్థానంలో బహుజన విద్యాబోధన జరగాలని, ఆ చైతన్యం కోసం బీసీ సంఘాల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో బహుజనులపై జరుగుతున్న దాడులపై పూర్ణచంద్రరావు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో రజకుల జనాభా వందమందిలో ముగ్గురు ఉన్నారన్నారు. ఇంత జనాభా ఉన్నా.. ఇప్పటి వరకు ఒకరో ఇద్దరో ఎమ్మెల్యే, అయ్యారు తప్పా.. కమ్మ, వెలమల జనాభా కంటే ఎక్కువగానే ఉన్నా.. చట్టసభల్లో జనాభా దామాష ప్రకారం స్థానం దక్కలేదన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులు గుడికి వెళ్తే ఆలయంలో రెడ్డి కుల సర్పంచ్ కుల దురహంకారంతో రజకులపై దాడి చేసి పసిపాప ప్రాణాలు బలిగొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రజక జాతికి చెందిన మహనీయుడు అయిన సంత్ గాడ్గే బాబా జయంతి ఇలాంటి దుర్మార్గాలు జరగడం బాధాకరమన్నారు. దేశంలో అంటరాని తనాన్ని నిర్మూలించాలని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు సంత్గాడ్గే బాబా అన్నారు. ఆయన ఎన్నో స్కూళ్లను పాఠశాలను స్థాపించారన్నారు. రజకులు హిందువులు కాదా? రెడ్డీలే ఆ దేవుళ్లకు తాబేదార్లా? అని ప్రశ్నించారు. అందుకే బీసీల రక్షణ చట్టం తేవాలని డా. పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. ఏపీలో చంద్రబాబు నాయుడు బీసీల రక్షణ చట్టాలు తెస్తామని ప్రగల్భాలు పలకారే తప్పా.. హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం రేవంత్రెడ్డి తీర్మానం చేసి సంతకం పెట్టారు కానీ, పీఎం మోదీ ఎందుకు సంతకం పెట్టలేదో చెప్పాలన్నారు. అదే కమ్మ, వెలమ రెడ్ల కోసం పీఎం మోడీకి ఎలాంటి కోర్టులు అడ్డురాలేదని, పది రోజుల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీజేపీ హిందువుల పార్టీ అంటున్నారు. మరి తెలంగాణలో బీసీ హిందువులకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెద్దలు ముస్లింలను సాకుగా చూపించి హిందువులందరినీ ఏకం చేసి ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే ప్రయత్నమే తప్ప వారి సంక్షేమం పట్టిలేదన్నారు. అందుకే బహుజన కులాల నుంచి నాయకులు ఎదిగి రావాలని పిలుపునిచ్చారు. సంత్ గాడ్గే బాబా స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని డా. పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ టైమ్స్ సూర్యారావు తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ కనకయ్య బీసీ జాతీయదళ్ అధ్యక్షులు దండు కుమార స్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిగా నిలుస్తాయి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దటంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్ సేవలు ఎంతో వెలకట్టలేనివని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 28వ తేదిన పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర జి. జితేందర్‌రెడ్డి,డి.ఆర్.ఓ.వెంకటాచారిలతోకల్సి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు ఎన్నో క్రీడల్లో రాణించేలా ప్రత్యేక మెళకువలు నేర్పించి,దేశ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఆయన అందించిన సేవలు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. హైదరాబాద్ జిల్లాలోనే కాకుండా మారుమూల ఆదిలాబాద్ జిల్లాలో పనిచేసిన కాలంలో విద్యార్థుల క్రీడాభివృద్ధికి ఆయన విలువైన సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు. జిల్లాలో ఇప్పటికే రెండు సార్లు సి.ఎం. కప్ హైదరాబాద్ జిల్లాకు వరించటం జరిగిందని, ఈసారికూడా సి.ఎం. కప్ హైదరాబాద్ జిల్లానే సాధించేలా క్రీడాకారులకు వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ కల్పించారని సుధాకర్‌ను అభినందించారు. క్రీడాభిమాని కావడంతో రిటర్‌మెంట్ అయిన తర్వాతకూడా




క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ,సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు,టిఎన్‌జివోస్ అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,ఆర్డీవో కె. రామకృష్ణ,ఉద్యోగులు ఆయన జిల్లాకు అందించిన క్రీడా సేవలు గురించి ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తోపాటు అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# "ఇల్యూషనరీ వరల్డ్"లోకి అడుగుపెట్టండి

## హైదరాబాద్‌లో ఘనంగా పారడాక్స్ మ్యూజియం ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: అద్భుతాల ప్రపంచంలోకి మునిగిపోండి! సోమాజిగూడలోని ప్రణవ వన్ హైదరాబాద్ భవనం (గ్రౌండ్ ఫ్లోర్‌లో (మెట్రో పిలర్ 1139 వద్ద, ఇర్రమ్ మంజిల్ మెట్రో స్టేషన్ ఎగ్జిట్ గేట్ ఎ సమీపంలో) పారడాక్స్ మ్యూజియం సోమవారం అధికారికంగా తన ద్వారాలు తెరిచింది. ఈ గ్లోబల్ ఎడ్యుటైన్‌మెంట్ శక్తికేంద్రం కళ, విజ్ఞానం ఆప్టికల్ ఇల్యూషన్లను సమ్మిళితం చేసి మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. 2022లో మిల్టోస్ కంబౌరిడెస్ మరియు సాకిస్ టానిమానిడిస్ స్థాపించిన పారడాక్స్ మ్యూజియం మొదట ఒస్లోలో ప్రారంభమై, అనంతరం లండన్, పారిస్, మియామి, స్టాక్‌హోమ్, బెర్లిన్, షాంఘై, బార్సిలోనా, ముంబై వంటి 16 ప్రఖ్యాత నగరాలలో 40 లక్షల మందికి పైగా సందర్శకులను ఆకట్టుకుంది. హైదరాబాద్‌లో మీ కోసం ఏముంది? సందర్శకులను ఆకట్టుకునే 50కి పైగా మైండ్-బెండింగ్ ప్రదర్శనలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వాటిలో జీరో గ్రావిటీ రూమ్, ఇన్ఫినిటీ వెల్, పారడాక్స్ టన్నెల్, పారడాక్స్ సోఫా, వాకింగ్ కేలైడోస్కోప్, మిర్రర్ మేజ్ మరియు ఏమ్స్ రూమ్ ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంలో ప్రత్యేకంగా స్థానిక శైలిని ప్రతిబింబించే ప్రత్యేక ఏర్పాట్లు మరియు "మెల్టింగ్ ఆర్ట్" ఇన్‌స్టాలేషన్లు కూడా ఉన్నాయి. అన్ని వయసుల వారికి అనువుగా రూపొందించిన ఈ 60 నుంచి 90 నిమిషాల అనుభవం నవ్వులు, వాస్తవాన్ని తారుమారు చేసే వినోదం మరియు పజిల్‌లను ఇష్టపడే కుటుంబాలకు ఎండ్లెస్ ఫోటో అవకాశాలతో కూడిన అద్భుతమైన సమ్మేళనాన్ని అందిస్తుంది.

## అనన్య పాండేతో కలిసి సరికొత్త స్ప్రింగ్ సమ్మర్ '26 కలెక్షన్‌ను ఆవిష్కరించిన 'ఆరేలియా'




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:ప్రముఖ మహిళల ఎథ్నిక్ వేర్ బ్రాండ్ 'ఆరేలియా', బాలీవుడ్ నటి అనన్య పాండేతో కలిసి తన స్ప్రింగ్ సమ్మర్ '26 కలెక్షన్‌ను తాజాగా ప్రారంభించింది. హమేషాట్రెండింగ్ ప్రచారంలో భాగంగా రూపొందించిన ఈ కలెక్షన్, భారతీయ సంప్రదాయానికి ఆధునిక ట్రెండ్స్‌ను జోడించి యువతను ఆకట్టుకునేలా ఉంది. కుర్తాలు, కో-ఆర్డ్ సెట్స్, కఫ్తాన్లు మరియు సమ్మర్ డెనిమ్స్ వంటి వైవిధ్యమైన డిజైన్లతో ప్రతిరోజూ స్టైలిష్‌గా, సౌకర్యవంతంగా కనిపించాలనుకునే మహిళల కోసం ఈ ప్రత్యేక శ్రేణిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ సీఈఓ అనంత్ దాగా మాట్లాడుతూ, నిరంతరం మారుతున్న ఫ్యాషన్ ప్రపంచంలో మహిళలకు చేరువవ్వడమే ఆరేలియా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కలెక్షన్‌లో తేలికపాటి కాటన్ వస్త్రాలు, ఫ్లోరల్ ప్రింట్లు మరియు 'మామ్ ఉ మీ' వంటి ప్రత్యేక శ్రేణులు ఉన్నాయని, ఇవి పండుగలకు, ప్రయాణాలకు మరియు రోజువారీ వాడకానికి ఎంతో అనువుగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ఈ కొత్త కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న ఆరేలియా స్టోర్‌లతో పాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా అందుబాటులో ఉంది.

## వీకే మ్యూజిక్ మీడియా పాటల సందడి!!

వీకే మ్యూజిక్ మీడియా ఆధ్వర్యంలో చెప్పవే చిరుగాలి-శీర్షికన సినీ సంగీత విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. లక్ష్మీప్రియశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అపురూపగాయని డా.స్వర్ణ మంగళంపల్లి, సురేశ్,వినోద్‌రాజ్, డా.చంద్రశేఖర్, చైతన్య, పుష్పవల్లి పాటలను ఆలపించారు. నీ నవ్వులో స్నేహమూ, ఈ నాటి ఈ హాయి, సన్నా జాజికి గున్నామావికి పెళ్ళి కుదిరింది...తదితర సినీగీతాలను గాయనీ గాయకులు చక్కగా ఆలపించారు.డా.స్వర్ణమంగళంపల్లి మధురంగా పాటలను ఆలపించి ప్రతిభ చాటారు. కర్ణాటక సంగీతంలో డాక్టరేట్‌చేసిన స్వర్ణ సినిమాపాటలను సైతం అలవోకగా పాడుతూ ప్రేక్షకులను రంజింపచేయడంలో దిట్ట .ఆమె పాటలకు మంచి ఆదరణ లభిస్తుందని స్వర్ణ మంగళంపల్లి ఆనందం వ్యక్తం చేసారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు పి.వి. రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సర్వమత సమైక్యతే రంజాన్ అని ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్‌లో మైనారిటీ నేత సలీం పాషా ఇఫ్తార్ విందకు డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు దగ్గరుండి విందును వడ్డించారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు పాటిస్తున్న కఠోరమైన దీక్షతో పాటిస్తున్న రంజాన్ మాస ఉపవాస దీక్షలను అల్లా స్వీకరించాలని, రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్ పాషా, ఫిరోజ్, జహంగీర్, నాగరాజు, భారత్, మోజెస్, కృపవరం తదితర హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు, స్థానికులు పాల్గొన్నారు.

